COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 25 జూన్, 2023.

# మహా పాదయాత్రకి కదిలి వస్తున్న పోలవరం నిర్వాసితులు
# ఆరో రోజు వి ఆర్ పురం లో ఉత్సాహంగా ప్రారంభం

ఇంటికో మనిషి.... ఊరుకో బండి ....అనే నినాదంతో పోలవరం మహా పాదయాత్ర ముందుకు సాగుతోంది. పోలవరం నిర్వాసితుల హక్కుల సాధన కోసం సిపిఎం ఆధ్వర్యంలో మహా పాదయాత్ర ఆరో రోజైన ఆదివారం వి ఆర్ పురం మండలంలో రామవరంపాడు నుంచి ప్రారంభమైంది. పాదయాత్ర వస్తుందని తెలుసుకున్న ఆయా గ్రామాల ప్రజలు పూలదండలతోనూ, హారతులతోనూ ఘన స్వాగతం బిందెలతో రోడ్లపైనీళ్లు పోసి ప్రత్యేక ఆహ్వానం తెలుపుతున్నారు.

అడవి వెంకన్నగూడెంలోఆదివాసి పోరాట యోధులు, మాజీ ఎమ్మెల్యే కుంజా బుజ్జి స్మారక స్తూపానికి మహా పాదయాత్ర బృందం నివాళులర్పించింది. అదే గ్రామంలో ఆ పార్టీ నేత బొప్పెన భీమయ్య, కుంజ లాలయ్య, లాలమ్మ మారక స్థూపాలకు నివాళులర్పించారు. సున్నం వారి గూడెంలో ఆదివాసి పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య స్మారక స్థూపానికి మాజీ ఎంపీపీ కారం సిరమయ్య స్మారక స్తూపానికి పాదయాత్ర బృందం నివాళులర్పించింది.రామవరం లో ప్రారంభమైన పోరు కేక మహా పాదయాత్ర సోములగూడెం మీదుగా లక్ష్మీ నగరం, అడవి వెంకన్నగూడెం, తుష్టి వారి గూడెం, ప్రతిపాక, చింత రేగు పల్లి, కన్నాయిగూడెం, మధ్యాహ్నానికి సున్నం వారి గూడెం చేరుకుంది. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం చిన్నమటపల్లి, పెద్దమటపల్లి, ఉమ్మడివరం, అన్నవరం మీదుగా రేఖపల్లి చేరుకుంటుంది.

ప్రతిపాక గ్రామ సర్పంచి, వైసీపీ మద్దతుదారు, పిట్టా రామారావు పాదయాత్ర బృందానికి స్వాగతం తెలిపి, గ్రామస్తులు తరఫున భూ పరిహారం, ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ సమస్యలపై వినత పత్రం అందజేశారు. గోదావరి వరదలకు ఈ ప్రాంతంలో ప్రతి కుటుంబము ముంపునకు గురవుతుందని, పోరు కేక మహా పాదయాత్రలో పార్టీలకు అతీతంగా భాగస్వాములు కావాలని కోరారు.

రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి సున్నం వారి గూడెంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని పోలవరం నిర్వాసితుల పోరు యాత్రకు తన సంపూర్ణ మద్దతు మాజీ ఎమ్మెల్యే తో పాటు జడ్పిటిసి వి రంగారెడ్డి, ముత్యాల రామారావు తదితరులు పాల్గొన్నారు. అడవి వెంకన్నగూడెం లో ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్రెడ్డి మద్దతు తెలిపి పాదయాత్రలో కలిసి నడిచారు.

సోములు గూడెం ప్రాంతంలో తూర్పుగోదావరి జిల్లా సిపిఎం కార్యదర్శి టీ అరుణ్, రాజమహేంద్రవరం నగర కార్యదర్శి బి పవన్, నాయకులు ఎస్ ఎస్ మూర్తి, డివైఎఫ్ఐ అధ్యక్షులు బి రాంబాబు పాల్గొని మద్దతు తెలిపారు. అడవి వెంకన్నగూడెంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు మద్దతు తెలిపి పాదయాత్రలో కలిసి నడిచారు. గిరిజన సంఘం మైదాన ప్రాంత రాష్ట్ర కార్యదర్శి బి గోపి, గౌరవ అధ్యక్షులు జ.బాలాజీ నాయక్, నాయకులు రాజు మురళీకృష్ణ ,ఆనందరావు ,అమ్మిరెడ్డి ,యోహాను తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు సున్నం వారి గూడెం లో పాల్గొని తమ మద్దతు తెలిపారు. జిల్లా కార్యదర్శి కవిత, జిల్లా కమిటీ సభ్యులు లలిత పలువురూ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సిఐటియు మండల కార్యదర్శి రాజేశ్వరి , నాయకులు సున్నం రంగమ్మ తదితరులు వినతి పత్రం అందజేశారు . అంగన్వాడి హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కూనవరం మండల అధ్యక్షులు అన్నపూర్ణ సున్నం వారి గూడెంలో మద్దతు తెలిపి ఆ రంగ సమస్యల ప్రస్తావిస్తూ పాదయాత్ర బృందానికి వినతిపత్రం అందజేశారు. , సిపిఎంతెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎలమంచిలి రవి, రైతు సంఘం నాయకులు బి బి జి తిలక్, బాల నర్సారెడ్డి అడవి వెంకన్నగూడెంలో పాదయాత్రకు మద్దతు తెలిపి యాత్రలో కలిసి నడిచారు. గిరిజన సంఘం అధ్యక్షులు లోతా రాంబాబు, కార్యదర్శి పులి సంతోష్ పాదయాత్రలో పాల్గొన్నారు.

J. Jayaram

(జె.జయరాం)
ఆఫీసు కార్యదర్శి